


# నిరపరాధరక్తము

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

1. *నిరపరాధుల రక్తము చిందింపకూడదు - Jeremiah(యిర్మీయా) 22:3*
   యెహోవా ఈలాగు ఆజ్ఞనిచ్చుచున్నాడు మీరు నీతి న్యాయముల ననుసరించి నడుచుకొనుడి , దోచుకొనబడినవానిని బాధపెట్టువాని చేతిలోనుండి విడి పించుడి, పరదేశులనైనను తండ్రిలేనివారినైనను విధవ రాండ్రనైనను బాధింపకుడి వారికి ఉపద్రవము కలుగజేయ కుడి, **ఈ స్థలములో నిరపరాధుల రక్తము చిందింపకుడి.**
2. *నిరపరాధుల రక్తము అప్పగించుట పాపము : Matthew(మత్తయి సువార్త) 27:4*
   **నేను నిరపరాధరక్తమును(అనేక ప్రాచీన ప్రతులలో-నీతిమంతుని రక్తమును అని పాఠాంతరము) అప్పగించి పాపము చేసితినని చెప్పెను.** వారుదానితో మాకేమి? నీవే చూచుకొనుమని చెప్పగా
3. *నిరపరాధుల రక్తము చిందించుట దోషము : Jeremiah(యిర్మీయా) 26:15*
   అయితే మీకు చెవులార ఈ మాటలన్నిటిని చెప్పుటకు నిజముగా యెహోవా మీయొద్దకు నన్ను పంపియున్నాడు గనుక,మీరు నన్ను చంపినయెడల మీరు మీమీదికిని ఈ పట్టణముమీదికిని దాని నివాసుల మీదికిని నిరపరాధి రక్తదోషము తెప్పించుదురని నిస్సందేహముగా తెలిసికొనుడి.
4. *నిరపరాధుల రక్తము ఒలికించుట వలన దేశము అపవిత్రమవుతుంది: Psalms(కీర్తనల గ్రంథము) 106:37,38*
   మరియు **వారు తమ కూమారులను తమ కుమార్తెలను దయ్యములకు బలిగా అర్పించిరి.**
   **నిరపరాధ రక్తము, అనగా తమ కుమారుల రక్తము తమ కుమార్తెల రక్తము ఒలికించిరి** కనానుదేశపువారి బొమ్మలకు వారిని బలిగా అర్పించిరి **ఆ రక్తమువలన దేశము అపవిత్రమాయెను.**
5. *నిరపరాధుల రక్తముచేత నింపబడిన స్థలము : Jeremiah(యిర్మీయా) 19:4*
   ఏలయనగా వారు నన్ను విసర్జించి యీ స్థలములో అపచారము చేసి యున్నారు వారైనను వారి తండ్రులైనను యూదా రాజులైనను ఎరుగని **అన్యదేవతలకు దానిలో ధూపము వేసి నిరపరాధుల రక్తముచేత ఈ స్థలమును నింపిరి.**
6. *యెరూషలేము నిరపరాధుల రక్తముతో నింపబడింది - 2 Kings(రెండవ రాజులు) 21:16*
   మరియు మనష్షే యెహోవా దృష్టికి చెడు నడతనడిచి, యూదా వారిని పాపములో దింపినది గాక **యెరూషలేమును ఈ కొననుండి ఆ కొనవరకు రక్తముతో నిండునట్లు నిరపరాధుల రక్తమును బహుగా ఒలికించెను.**
7. *నిరపరాధులను చంపుటకు త్వరపడు కాళ్ళు - Isaiah(యెషయా గ్రంథము) 59:7*
   **వారి కాళ్లు పాపముచేయ పరుగెత్తుచున్నవి నిరపరాధులను చంపుటకు అవి త్వరపడును** వారి తలంపులు పాపహేతుకమైన తలంపులు పాడును నాశనమును వారి త్రోవలలో ఉన్నవి.
8. *నిరపరాధులను చంపుచేతులు - Proverbs(సామెతలు) 6:17*
   అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు **నిరపరాధులను చంపు చేతులును**
9. *చాటైన స్థలములలో నిరపరాధులు చంపబడుచున్నారు - Psalms(కీర్తనల గ్రంథము) 10:8*
   తామున్న పల్లెలయందలి మాటుచోటులలో పొంచియుందురు **చాటైన స్థలములలో నిరపరాధులను చంపుదురు** వారి కన్నులు నిరాధారులను పట్టుకొనవలెనని పొంచి చూచును.

*ముగింపు : Matthew(మత్తయి సువార్త) 23:35* నీతిమంతుడైన హేబెలు రక్తము మొదలుకొని బలిపీఠమునకును దేవాలయమునకును మధ్య మీరు చంపిన బరకీయ కుమారుడగు జెకర్యా రక్తమువరకు భూమిమీద**చిందింపబడిన నీతిమంతుల రక్తమంతయు మీ మీదికి వచ్చును.**